

శాలిగౌరారం : రామగిరిలో హరితోత్సవంలో పాల్గొన్న సర్పంచ్ బండారు శంకరయ్య, అధికారులు



కేతేపల్లి : ఇనుపాముల లోమొక్కను నాటుతున్న జడ్పీటీసీ బొప్పని స్వర్ణలత, అధికారులు



చిట్యాల: నర్సరీలో మొక్కలు నాటుతున్న మున్సిపల్ చైర్మన్ చిన వెంకట్‌రెడ్డి

# సీఎం కేసీఆర్ ముందుచూపుతోనే ఆకుపచ్చ తెలంగాణ

- జడ్పీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య
- నియోజకవర్గ వ్యాప్తంగా హరితోత్సవం
- పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు

నార్కట్‌పల్లి జూన్ 19 : ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుచూపుతో చేపట్టిన హరితహారంతోనే ఆకుపచ్చ తెలంగాణ సాధించారని జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు.రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం అటవీశాఖ ఆధ్వర్యంలో స్థానిక పట్టణ కేంద్రంలో శబరి గార్డెన్‌లో నియోజకవర్గ స్థాయి హరితోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ముందుగా రాశి రిఫ్రాక్టరీ కంపెనీ పక్కనున్న వెంచర్లలో మొక్కలు నాటి ర్యాలీగా తిరిగి వచ్చారు. అనంతరం జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి సారధ్యంలో గ్రామాల్లో రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటి ఆకు పచ్చ గ్రామాలుగా తీర్చిదిద్దినట్లు పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే హరిత హారం రాష్ట్రంలో విజయవంతమైందన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, జిల్లా ఫారెస్ట్ అధికారి రాంబాబు ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, చిట్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకట్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, రైతుబంధు మండలాధ్యక్షులు యానాల అశోక్ రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

శాలిగౌరారం : మండల వ్యాప్తంగా సర్పంచులు, అధికారులు, ప్రజలు ర్యాలీ నిర్వహించి మొక్కలను నాటి నీళ్లుపోశారు. ఆయా కార్యక్రమాల్లో బండారు శంకరయ్య, ఇంతియాజ్, అధికారులు పాల్గొన్నారు.

నకిరేకల్ : మండలంలోని నోముల గ్రామ హరితోత్సవంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని గ్రామపంచాయతీ నుండి వైకుంఠధామం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం వైకుంఠధామంలో మొక్క నాటి నీళ్లు పోశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మాద ధనలక్ష్మీనగేశ్‌గౌడ్, ఎంపీడీఓ అండాలు, ఎంపీఓ నాగలక్ష్మి, ఏపీఓ రమణయ్య, స్పెషల్ అధికారి మల్లేశ్, కార్యదర్శి రమేశ్, నాయకులు ఆలకుంట్ల సైదులు, వీర్లపాటి రమేశ్, జంగయ్య, ఎండీ ఖాసీంఖాన్, వెల్మకంటి జానయ్య పాల్గొన్నారు.

కట్టంగూర్ : మండల వ్యాప్తంగా హరితోత్సవం నిర్వహించారు. కట్టంగూర్‌లో అధికారులు, ప్రజాప్రతినిధులు ర్యాలీగా నిర్వహించి నర్సరీలు, పల్లెప్రకృతి వనాల్లో మొక్కలు నాటారు. కార్యక్రమంలో జడ్పీటీసీ తరాల బలరాములు, ఎంపీటీడీఓ పోరెళ్ల సునీత, ఎంపీఓ మహ్మద్ అథర్ పర్వేజ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పోగుల నర్సింహ, ఏపీఓ కడెం రాంమోహన్, ఏపీఎం చొగోని వినోద, సర్పంచులు పాల్గొన్నారు

చిట్యాల : చిట్యాలలో మున్సిపల్ చైర్మన్ కోమటి రెడ్డి చిన వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీగా నిర్వహించారు. రైతువేదిక సమీపంలోని నర్సరీలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, కమీషనర్ మందడి రాందుర్గారెడ్డి, కౌన్సిలర్లు కోనేటి కృష్ణ, జిట్ట పద్మ, బెల్లి సత్తయ్య, రుద్రవరం పద్మ, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మెండె సైదులు, నాయకులు పొన్నం లక్ష్మయ్య, జిట్ట చంద్రకాంత్, గంట శ్రీనివాస్‌రెడ్డి, శీల సత్యనారాయణ, రంగ వెంకన్న, ప్రవీణ్ పాల్గొన్నారు.



గుండ్రాంపల్లిలో సీఎం కేసీఆర్ నాటిన మొక్కకు నీళ్లు పోస్తున్న జడ్పీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి ,ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

## సీఎం కేసీఆర్ స్ఫూర్తితోనే మొక్కల పెంపకం

- చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి ,ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

చిట్యాల, జూన్ 19 : సీఎం కేసీఆర్ స్ఫూర్తితోనే హరితహారంలో మొక్కలు నాటుతున్నట్లు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో సీఎం కేసీఆర్ నాటిన మొక్కకు వారు పూజలు చేసి పక్కకు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ కాళిందిని, ఎంపీపీ కొలను సునీతావెంకటేశ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆది మల్లయ్య, చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకట్‌రెడ్డి, సర్పంచ్ రత్నం పుష్పానర్సింహ, ఎంపీడీఓ లాజర్ తదితరులు పాల్గొన్నారు.



కట్టంగూర్ : పల్లెప్రకృతి వనంలో మొక్కలు నాటుతున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



నల్లగొండ రూరల్ : రెడ్డి కాలనీలో మొక్క నాటుతున్న సర్పంచ్ ఎలుక శ్రీనివాస్‌రెడ్డి, గ్రామస్తులు

## హత్యాయత్నం కేసులో ఇద్దరికి రిమాండ్

మర్రిగూడ,జూన్ 19 : భార్య వివాహేతర సం బంధం పెట్టుకుందనే అనుమానంతో అనుమానితుడిపై హత్యాకు యత్నించిన కేసులో ఇద్దరు నిందితులను రిమాండ్ తరలించినట్లు నాంపల్లి సీఐ విఠల్ రెడ్డి తెలిపారు.మండలకేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో సోమవారం కేసుకు సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. చర్లగూడెం గ్రామానికి చెందిన మాదగోని శ్రీను తన భార్యతో అదే గ్రామానికి చెందిన బండ శ్రీను వివాహేతర సంబంధం ఉందన్న అనుమానంతో హత్య చేయాలనుకున్నాడు. దాంతో హైదరాబాద్‌లోకత్తులను కొనుగోలు చేశాడు. ఈ నెల 13 న మండలకేంద్రానికి బంధువుల వివాహానికి వచ్చిన బండ శ్రీను వైన్స్ దుకాణం వద్ద పై నిందితుడు శ్రీను తన స్నేహితుడు రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందినశ్రవణ్‌కుమార్‌తో కత్తులతో దాడి చేసి పరారయ్యారు. ఈ ఘటనలో శ్రీను తీవ్రంగా గాయపడ్డాడు. బాధితుడి తండ్రి సత్తయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితులను సరంపేట ఎక్స్ రోడ్ దగ్గర ఉన్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు సోమవారం పోలీసులు వారిని అదుపులోనికి తీసుకొని విచారించారు. నేరం అంగీకరించడంతో రిమాండ్‌కు తరలించారు.

# భట్టి పాదయాత్రలో లొల్లి లొల్లి

- నకిరేకల్‌లో తోసుకున్న వేదాసు వర్సెస్ దైద వర్గీయులు
- సైలెంట్‌గా ఉండిపోయిన కొండేటి, చెరుకు సుధాకర్



గొడవ పడుతున్న కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ కార్యకర్తలు, నాయకులు

నకిరేకల్, జూన్ 19 : కాంగ్రెస్ సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్రలో ఆ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ నేతల మధ్య ఆధిపత్య పోరు మరోసారి భగ్గుమంది. సోమవారం నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో కొనసాగిన పాదయాత్రలో పార్టీ కార్యకర్తల మధ్య తోపులాట జరుగడంతో స్వల్ప ఉద్రిక్తతకు దారితీసింది. నకిరేకల్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిత్వం కోసం పోటీ పడుతున్న కొండేటి మల్లయ్య, దైద రవీందర్, వేదాసు శ్రీధర్ నకిరేకల్ సెంటర్ కార్నర్ మీటింగ్‌లో ప్రజలకు అభివాదం చేస్తున్న క్రమంలో భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి సంబంధించిన డీజే పాటలను వేయడంతో కోమటిరెడ్డి వర్గీయులు జోష్‌లో మునిగిపోయారు. కార్యకర్తలు జై కోమటిరెడ్డి అని నినాదాలు చేస్తుండడంతో పరిస్థితిని గమనించిన భట్టి విక్రమార్క అందరు నాయకులున్న వాహనం ఎక్కకుండా మరో ఓపెన్ టాప్ వెహికిల్ ఎక్కి ప్రసంగించారు. ఈ పాదయాత్రను కొందరు వ్యక్తులు డిస్టర్బ్ చేస్తున్నారని, పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించడంతో అది నచ్చని కొంతమంది కార్యకర్తలు ఒకరినొకరు తోసుకుంటూ గొడవకు దిగారు. ఈ సందర్భంగా భట్టి ఉన్న వాహనాన్ని నియోజకవర్గ నాయకులు ఎవరూ ఎక్కకుండా సెక్యూరిటీ అడ్డుకున్నారు. దాంతో మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్, రాష్ట్ర నాయకుడు వేదాసు శ్రీధర్ ఇరువురు భట్టి ఉన్న వాహనం ఎక్కే ప్రయత్నంలో ఉద్రిక్తతకు దారితీసింది. ఇరువురి వర్గీయులు అసంతృప్తికి లోనై గొడవకు దిగారు. డీసీసీ అధ్యక్షుడు శంకర్ నాయక్ పరిస్థితిని గమనించి భట్టి ప్రసంగం ముగించే ముందు వారిద్దరినీ భట్టి వాహనంలోకి ఎక్కించారు. టీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య, టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెరుకు సుధాకర్ మాత్రం వేరే వాహనంలో సైలెంట్‌గా అలాగే ఉండిపోవడం, భట్టి వాహనంలోకి ఎక్కకపోవడంతో వారి వర్గీయులు కొంత అసహనానికి గురైనట్లు తెలుస్తున్నది.



లబ్ధిదారుడి చెక్కును అందజేస్తున్న ఎంపీపీ నరేందర్‌రెడ్డి

## సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

నార్కట్‌పల్లి, జూన్ 19 : మండలంలోని మాంద్ర గ్రామానికి చెందిన జెడిగ సందీప్‌కు సీఎం సహాయ నిధి నుంచి రూ. 60 వేలు మంజూరయ్యాయి. సంబంధిత చెక్కును స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి లబ్ధిదారుడికి అందజేశారు. కార్యక్రమంలో దొండ రమేశ్, మేకల కరుణాకర్ రెడ్డి, కన్నెబోయిన సైదులు, మహేశ్ పాల్గొన్నారు.

## స్వర్ణకార సంఘం భవనానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

రామన్నపేట, జూన్ 19 : మండలకేంద్రంలో స్వర్ణకారుల భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ మండలంలోని స్వర్ణ కారులు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు సోమవారం నార్కట్‌పల్లిలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రూ. 10లక్షల నిధులను మంజూరు చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు స్వర్ణకారుల సంఘం మండలాధ్యక్షుడు కన్నెకంటి వెంకటేశ్వరచారి తెలిపారు. అనంతరం స్వర్ణకారులుఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలోవిశ్వ బ్రాహ్మణ సంఘం మండలాధ్యక్షుడు మారోజు అనంతచారి, నాయకులు చొల్లేటి చంద్రశేఖరచారి, ఆకవరపు శ్రీనివాసచారి, శ్రీరామోజు నర్సింహాచారి, మారోజు రాఘవచారి, నాగభూషణచారి, సుచిత్ర, పాండు రంగా చారి, ప్రభాకరచారి, అంజయ్య, రామకృష్ణ పాల్గొన్నారు.

## గోపయ్యకుటుంబానికి ఎమ్మెల్యే చిరుమర్తి పరామర్శ

నకిరేకల్ : నకిరేకల్‌కు చెందిన పందిరి గోపయ్య సోమవారం తెల్లవారుజామున మరణించారు. ఆయన మృతదేహానికి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. ఆయన వెంట నాయకులు పెండెం సదానందం, నడికుడి వెంకటేశ్వర్లు, సామ శ్రీనివాస్‌రెడ్డి, నాయిని మధు ఉన్నారు.

## నేడు శాలిగౌరారానికి ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ రాక

శాలిగౌరారం, జూన్ 19 : రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్న విద్యాదినోత్సవంలో ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ హాజరుకానున్నట్లు బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు ఐతగోని వెంకన్నగౌడ్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ముందుగా మండల కేంద్రంలో పీఏసీఎస్ కార్యాలయ కొత్త భవనాన్ని నిర్మించేందుకు శిలాఫలకాన్ని ఆవిష్కరించనున్నట్లు ఆయన తెలిపారు.

## మోడల్‌స్కూల్ విద్యార్థుల ప్రతిభ

శాలిగౌరారం, జూన్ 19 : మండలంలోని వల్లాల గ్రామంలోని మోడల్‌స్కూల్‌కు చెందిన నలుగురు విద్యార్థులు ఎన్‌సీసీ స్కాలర్‌షిప్‌నకు ఎంపికయ్యారని పాఠశాల ఎన్‌సీసీ అధికారి శీలం భద్రయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న సుంకి సాహితి, జాల శ్రేష్ఠ, ప్రణిత, షేక్ అబ్దుల్ హకీంలు ఎంపికైనట్లు తెలిపారు. వీరి ఎంపిక పట్ల పాఠశాల ప్రిన్సిపల్ రాగిణి అభినందించారు.

## రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ మృతి



నుజ్జునుజైన డీసీఎం

చిట్యాల, జూన్ 19 : మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలోని జాతీయ రహదారిపై ఆదివారం అర్ధరాత్రి రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ మృతి చెందాడు. ఎస్‌ఐ రవి తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ నుంచి నల్లగొండ వైపు రోడ్డు రోలర్‌తో వెళ్తున్న ట్రాలీ లారీ మరమ్మతుల కారణంగా డ్రైవర్ రోడ్డు పక్కన ఆపాడు. అదే క్రమంలో వెళ్తున్న డీసీఎం అతివేగంగా వెళ్తూ లారీని వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో జార్ఖండ్‌కు చెందిన డీసీఎం డ్రైవర్ వినయ్‌కుమార్ అలియాస్ బి.సింగ్‌కు తీవ్రగాయాలయ్యాయి. దాంతో నార్కట్‌పల్లి కామినేని దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.